పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి • రాప్తాడు

8న రోటరీ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరం

ధర్మవరం, న్యూస్‌టుడే : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 8న పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జయసింహ, నాగభూషణం తెలిపారు. శనివారం సాయంత్రం రోటరీక్లబ్ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. సోమవారం పట్టణంలోని సాంస్కృతిక మందిలో నిర్వహించిన కార్యక్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని రోటరీక్లబ్ ప్రతినిధులు వెంకటేశులు, నరేంద్రరెడ్డి, చలం, రామకృష్ణ పాల్గొన్నారు.

పునఃమూల్యాంకనానికి అవకాశం

బుక్కపట్నం: డైట్ మొదటి సంవత్సరం పరీక్షల ఎన్వలప్ కవర్‌ను నేడుగా టీవీలర్ ప్రభావతి, ఆడిపలితాలు గత 30వ తేదీన విడుదరయ్యాయని ప్రిన్సిపాల్ ఇన్‌ఛార్జ్ సెక్రెటరీ, డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, ఆంధ్ర హోస్పిటల్ ఎడుకేషన్ సొసైటీ, విజయవాడ-521225కు సంపాదించిన కోవిలం డైట్ ప్రిన్సిపల్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని విద్యార్థులు దరఖాస్తుతోపాటు ఎస్ స్విప్ట్ ద్వారా చెల్లించాలని సూచించారు. చలానా, జిరాక్సు మెమో, సొంత చిరునామాతో డీడీల ద్వారా చెల్లించకూడదని సూచించారు.

వైకల్యం చిన్నబోయింది..

• క్రీడల్లో రాణిస్తున్న విభిన్న ప్రతిభావంతులు • నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

సామాన్య విద్యార్థులతో సమానంగా..

పుట్టపర్తిలోని ఎనుములపల్లి ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి ప్రీతమ్ బరువు. తల్లి తల్లిదండ్రులు లక్ష్మీదేవి, రాజేశ్‌కుమార్ ఆటోలు నడిపి వచ్చిన డబ్బులతో ప్రీతమ్‌ను పాఠశాలకు పంపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం సమానంగా దివ్యాంగులు హాజరు రాజీపడని, ఎగ్జిసాధ్య నిరూపిత మైంది. పుట్టపర్తి, నల్లమాడ ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ అందరినీ ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రభుత్వ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2023నం ఆనంతపురంలో ప్రభుత్వం నిర్వహించిన స్పెషల్ ఒలంపిక్ భారత్‌లో ప్రతిభ చాటిన దివ్యాంగులపై కథనం.

- న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం, నల్లమాడ

క్రీడల్లో ముందంజ

కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న పుట్టపర్తికి చెందిన హేమలత, రామాంజనేయులకు బుద్ధిమాంద్యంగల కుమార్తె పుట్టిందని నిరాశ చెందలేదు. అమ్మాయి అయినా అల్లారుముద్దుగా చూసుకుంటూ తమ కుమార్తె పల్లవిని ఎనుములపల్లి ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలకు పంపారు. ప్రస్తుతం ఆ బాలిక తొమ్మిదో తరగతి చదువుతోంది. 2023నం ఆనంతపురంలో ప్రభుత్వం నిర్వహించిన స్పెషల్ ఒలంపిక్ భారత్‌లో (ఎస్ఓటీ) 200 మీటర్ల పరుగుపందెంలో జిల్లా స్థాయిలో ప్రతిభ రెండో స్థానంలో నిలిచింది. ఉపాధ్యాయుల సహకారంతో క్రీడా సాధన చేస్తున్నారు.

బధిరుడైనప్పటికీ..

పుట్టపర్తికి చెందిన బధిర విద్యార్థి నేతాజీ ఎనుములపల్లి ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. తల్లి దండ్రులు లక్ష్మీదేవి, నాగేంద్ర తమకు ఉన్న 5 ఎకరాల పొలంలో వ్యవసాయం చేసు కుంటూ ఆ దంపతులు జీవనం సాగిస్తున్నారు. తన కుమారుడు బధిరుడైనప్పటికీ పాఠశాలలో చేరించి చదివిస్తున్నారు. చదువుతో పాటు క్రీడలపై ఆ విద్యార్థి ఆసక్తి పెంచుకోవడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సహించారు. క్రీడల సాధనకు సహకారం అందించారు. 2023నం ఆనంతపురంలో ప్రభుత్వం నిర్వహించిన స్పెషల్ ఒలంపిక్ భారత్‌లో (ఎస్ఓటీ) నేతాజీ లాంగ్ జంప్‌లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని సాధన చేస్తున్నారు.

నాన్నే.. అన్నీ

నల్లమాడకు చెందిన ఆటో డ్రైవర్ చెన్న కృష్ణ కుమారుడు హేమంత్‌కుమార్ దివ్యాంగుడు. దీంతో తల్లి వదిలి వెళ్లిపోయింది. దీంతో నాన్నే అమ్మై అన్ని సపర్యలు చేస్తూ పెంచుతున్నాడు. పాఠశాలకు పంపుతున్నాడు. నల్లమాడ ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో ఏటో తరగతి చదివే హేమంత్‌కుమార్ 2023నం ఆనంతపురంలో ప్రభుత్వం నిర్వహించిన స్పెషల్ ఒలంపిక్ భారత్‌లో (ఎస్ఓటీ) పరుగుపందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షిస్తున్నారు.

- న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం, నల్లమాడ

పాఠశాలలో ముళ్లపొదల తొలగింపు

పాఠశాల ప్రైమరీలో యంత్రంతో శుభ్రత పనులు చేయిస్తున్న హెచ్‌ఎం

కదిరి, న్యూస్‌టుడే : కదిరి కుటాగుళ్ల ఉన్నత పాఠశాల ఆవరణలోని ముళ్ల పొదలను సోమవారం తొలగించి శుభ్రం చేశారు. గత నెల 29వ తేదీన 'తనాడు' లో 'పాఠశాల ప్రాంగణం.. విషసికాకా సంరాం' శీర్షిక ప్రచురితమైన చిత్ర కథనానికి ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్ రాజు స్పందించారు. యంత్రం ఏర్పాటు చేసి ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు. దీంతో మైదానం ఆహ్లాదకరంగా తయారైంది. ఈ స్థలంలో భయం లేకుండా సంచారానికి సదుపాయం కలగడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

బుక్కపట్నం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడ్ యాప్ సంయుక్తంగా సీసీటీవీ ఇన్‌స్టాలేషన్, సాఫ్ట్ స్కిల్స్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మగ్బూల్ హొసేన్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికిష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ, ఐటీ థ్రీడయల్, డిగ్రీ పాస్ లేదా పైబుల్, ఆపైన చదువులు చదివిన వారు ఈ కోర్సులను నేర్చుకోవడానికి అర్హులన్నారు. ఆసక్తి గల యువతీ, యువకులు తమ ఆధార్ లింక్ అయిన మొబైల్ నంబరు కలిగి ఉండాలన్నారు. కోర్సు వ్యవధి 3 నెలలు ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చరవాణి నం: 79815 41994కు సంప్రదించాలని సూచించారు.

కంప్యూటర్ వాడకంపై అవగాహన అవసరం

కదిరి పట్టణం : కంప్యూటర్ వినియోగంపై ప్రతి విద్యార్థి ఆసక్తిని పెంచుకోవాలని హరీశ్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ సూచించారు. ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత, జాతీయ కాలుష్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆ పాఠశాల ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆన్లైనరాల్లోనూ కంప్యూటర్ వాడకం తప్పనిసరని, మంచి ఉద్యోగం సాధించాలంటే విద్యార్థి దశలోనే నైపుణ్యం సాధించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కాలుష్య నివారణ చర్యలు గురించి తెలియజేశారు. కంప్యూటర్, కాలుష్య నివారణ అంశాలపై విద్యార్థులు రూపొందించిన పరికరాలు, చేసిన చిత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీస్టో ఉత్సాహం.. చిత్రాలతో సందేశం

కదిరి మండలం ఎరుకల వాండ్లపల్లి సమీపంలోని హరీశ్ ఉన్నత పాఠశాలలో సోమవారం 'తనాడు' నిర్వహించిన చిత్ర లేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందేశాత్మక చిత్రాలు గీశారు. 'వాతావరణ కాలుష్యం - పర్యావరణ పరిరక్షణ' అనే అంశంపై జరిపిన చిత్రలేఖనం పోటీలో 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తమలోని సృష్టిస్థాయిలకు పదునుపెట్టగా చక్కటి సందేశాత్మక చిత్రాలను గీసిన ముగ్గురిని విజేతలకు ప్రకటించారు. పదో తరగతి శ్రీరక్ష ప్రథమ, తొమ్మిదో తరగతి ఓంసాయి ద్వితీయ, తొమ్మిదో తరగతి హర్షిత తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, డ్రాయింగ్ టీచర్ ప్రియాంక, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

- న్యూస్‌టుడే, కదిరి పట్టణం

బిల్లుల భారం తగ్గించాలని నిరసన

విద్యుత్తు డీఈఈతో వినతిని అందజేస్తున్న సీపీఐ, ఏపటీయూసీ నాయకులు

కదిరి, న్యూస్‌టుడే : పేదలపై మోపిన విద్యుత్తు బిల్లుల భారాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ సీపీఐ, ఏపటీయూసీ ఆధ్వర్యంలో కదిరిలోని విద్యుత్తు శాఖ డివిజన్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి లియాఖత్ మాట్లాడుతూ ట్రూఅప్ ఛార్జీలు, స్టార్ర్ మీటర్ ఏర్పాటు పేదలకు భారమన్నారు. ట్రూఅప్ ఛార్జీల ఉపసంహరించాలని, స్టార్ర్‌మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు డీఈఈ మోనిసెస్ మినలి వత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోట, శాంతి, హరిత, అనూష, మధునాయక్, ఎం.ఎస్.బాషా, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

అలంకరణలో శివుడు

ముది గుబ్బ, న్యూస్‌టుడే : ముది గుబ్బలోని శ్రీహరహర గణేశ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడు ఆహోర పాశుపత దాక్షుంపతిత రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్న స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ పూరోహితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తపాలా ఖాతా.. సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

- ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, న్యూస్‌టుడే: తపాలా ఖాతాలు పేరుతో అనేక ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిం చారు. తపాలా ఖాతాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధం లేదని, ప్రజలు ఎవరు నమ్ముద్దని సోమవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి ఎటువంటి ఆదేశాలు లేవన్నారు.

కనకదాస జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత, మహిళలు

కనకదాస జీవితం ఆదర్శం

భక్త కనకదాస జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. సోమవారం రామగిరి మండలం వెంకటాపురంలో స్థానిక కురుబ సంఘం ఆధ్వర్యంలో కనకదాస జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పరిటాల సునీత మహిళలతో కలసి కనకదాసు జీవాలు సమర్పించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం కంబళ్ల పంపిణీ చేశారు. ఆ తర్వాత గాదిమ్మంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ పరంధామయాదవ్, మాజీ సర్పంచి సురేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

దీపూటీ తహసీల్దారు అంపయ్యను సన్మానిస్తున్న ఆర్‌డీటీ మహేశ్

ధర్మవరం, న్యూస్‌టుడే : ధర్మవరం ఆర్‌డీటీ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అంపయ్యను సోమవారం ఆ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్‌డీటీ మహేశ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది సన్మానించారు. విధి నిర్వహణలో అంపయ్య అందరి మన్ననలు పొందారని ఆర్‌డీటీ పేర్కొన్నారు. శాలువా పూలమాలలతో ఆయన్ను సన్మానించి వీడ్కోలు పలికారు.

'ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్ తగదు'

కొత్తచెరువు: మడకశిర మండలం ఆముదాలగొంది ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం తగదని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థిని కీరాతకంగా హత్య చేయడాన్ని నాయకులు ఖండించారు. అయితే విరాపు సమయంలో ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, మనమానం వెంట వెళితే ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం తగదన్నారు. పీతఖటే ప్రమాణక ఖద్దిన షోకాజ్ నోటీసు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

నంబులపూలకుంట (గాండ్లపెంట) : మడకశిర మండలం అమిదా లగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సస్పెన్షన్ ఎత్తి వేసి, వ్యాయామ ఉపాధ్యాయిని ఇచ్చిన షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలని ఎపీయూ జిల్లా ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

వర్షంతో వరి రైతుల పాట్లు



చెన్నే కొత్తపల్లి: యర్రంపల్లి సమీపంలో నేలవాలిన వరిపంట

ధర్మవరం, న్యూస్‌టుడే : పెయింజల్ తుపాను ప్రభావంతో సోమవారం ధర్మవరం నియోజకవర్గంలో వర్షం పడింది. వరి పంట నూర్పిడులు చేస్తున్న తరుణంలో వర్షం పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వరి పంట నూర్పిడులు చేసిన రైతులు ధాన్యం తడవకుండా పట్టలు కప్పారు. ధర్మవరం మండలంలోనూ కలాల్లో ధాన్యంపై పట్టలు కప్పి వర్షం నుంచి రక్షించుకుంటున్నారు.

చెన్నే కొత్తపల్లి: తుపాను ప్రభావంతో మండల వ్యాప్తంగా పలు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రెండ్రోజులుగా ఆకాశం మబ్బులు కమ్ముకుంది. సోమవారం మోస్తరు వర్షం కురిసింది. దాంతో మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన వరి పంటలను నష్టం వాటిల్లింది. ముఖ్యంగా టమాట, వరి పంటలు దెబ్బతిన్నాయి. చెన్నే కొత్తపల్లి గ్రామాల్లో వరి పంట పాక్షికంగా నేలవాలింది.

ధర్మవరం-పోతులురెడ్డి పల్లి వద్ద రాష్ట్ర తరవకంగా ఇలా.

ఎం.ఆగ్రహారం ఆరోగ్య కేంద్రానికి గుర్తింపు

ఆగ్రహారంలో వైద్య సిబ్బందితో వైద్యులు

తాడిమర్రి, న్యూస్‌టుడే : మండలంలోని ఎం.ఆగ్రహారం ఆయాప్మాన్ ఆరోగ్య మందిరం ఎన్‌హెచ్‌ఎం (నేషనల్ హెల్త్ మిషన్) సంస్థ ఎన్‌కాస్ సర్టిఫికేట్ (జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు)కు ఎంపిక చేసింది. సోమవారం దేశ వ్యాప్తంగా ఈ సర్టిఫికేట్‌ల జాబితాను ఎన్‌హెచ్‌ఎం బృందం విడుదల చేసింది. ఆ జాబితాలో ఎం.ఆగ్రహారం ఆయాప్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు హరితా, గోవర్ధన్‌నాయుడు, హెల్త్ అసిస్టెంట్ హర్షవర్ధన్, ఎంఎల్‌హెచ్‌పీ పావని, ఏఎన్‌ఎం లక్ష్మీకాంతమ్మ, హెల్త్ సూపర్ వైజర్ రాంకుమార్ ఉనందం వ్యక్తం చేశారు. వారికి డీఎంహెచ్ఓ సెల్వీయా సాల్మన్, పలువురు వైద్య సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వైద్య సిబ్బంది అందుబాటులో ఉంది, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తుండటంతో ఈ గుర్తింపు లభించిందన్నారు.

వసతిగృహాలకు రూ.1.18 కోట్లు మంజూరు

ధర్మవరం, న్యూస్‌టుడే : ధర్మవరం నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాల మరమ్మతులకు ప్రభుత్వం నుంచి రూ. 1.18 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం తెలిపారు. నియోజకవర్గంలోని తాడిమర్రి ప్రభుత్వ బాలుర వసతిగృహం, ధర్మవరం బాలుర, బాలికల వసతిగృహంతో పాటు సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహాల భవనాల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాలవీరాంజనేయులు స్వామి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు.

హిందూ ఆలయాలు పరిరక్షించుకుందాం

ధర్మవరం పట్టణం : తిరుమల లడ్డూ ప్రసాదం వివాదంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు దిగ్భ్రాంతికి, ఆందోళనకు, ఆగ్రహానికి గురయ్యారని పీఏసీఎస్ జిల్లా సహకార్ ప్రముఖ్ వేదవ్యాస్ పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీన విజయవాడలో హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దీనిపై సోమవారం మండల పరిధిలోని పోతుకుంట ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ దేవాలయాల పరిరక్షణకు అందరూ నడుంబిగించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ప్రతినిధులు పాండే కృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా భారతి పురస్కారానికి అంతర్జాల పరీక్ష

కొత్తచెరువు: జిల్లాలో 12 సంవత్సరాల వయస్సు పైబడిన క్రీడాకారులు క్రీడా జ్ఞాన పరీక్షకు ఈ నెల 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా భారతి ఆఫర్డ్ ఆన్‌లైన్ పరీక్ష 8వ తేదీ నిర్వహిస్తారన్నారు. 50 ప్రశ్నలకు 25 నిమిషాల్లో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. 8వ తేదీ ఆఫ్‌లైన్ పరీక్షకు ఉదయం 5 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ లాగిన్ సమయం ఉంటుందన్నారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తారని తెలిపారు. తదుపరి వివరాలకు క్రీడా భారతి వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన సూచించారు.

బెదిరిస్తున్నారని మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు

తాడేపల్లి, న్యూస్‌టుడే : పులివెందులకు చెందిన షేక్ సోనా అనే వ్యక్తి తన వద్ద రూ. 40 లక్షలు అప్పు తీసుకుని చెల్లించకుండా వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి, వైసీపీ మరో నలుగురు మంటూ బెదిరిస్తున్నారని శ్రీసత్యసాయి జిల్లా తాపట్లకి చెందిన అమ్మాజీ చిట్టి, బజీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు విన్నవించుకున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసంలో సోమవారం జరిగిన 'ప్రజాదర్బార్'లో అమ్మాజీ మంత్రికి మినహ్రపతం అందజేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ధర్మవరం పట్టణం : గత 16 సంవత్సరాలుగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న 104 కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు జేపీ రమణ డిమాండు చేశారు. సోమవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 104 కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, నాయకులు ఆయాబ్టూన్, జంగమన్న తదితరులు పాల్గొన్నారు.

కోళ్లు ఎత్తుకెళ్లారని అడిగినందుకు దాడి

కనగానపల్లి, న్యూస్‌టుడే: కోళ్లను ఎత్తుకెళ్లారని అడిగినందుకు దాడి చేసి ఇద్దరిని గాయపర్చిన ఘటన సోమవారం మండలంలోని తాంచెర్ల గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుల వివరాల మేరకు.. తాంచెర్లకు చెందిన వైకాపా సానుభూతిపరులు బాబావలి, బబీర్ ఖంటి వద్ద కోళ్లను పెంచుకుంటున్నారు. పది రోజుల కిందట వీరి కోళ్లను ఆదే గ్రామానికి చెందిన వైకాపా నాయకులు మునీంద్ర, రాజయ్య కొన్ని కోళ్లను ఎత్తుకెళ్లారు. ఈ విషయంపై బాబావలి, బబీర్ మందలించడంతో మనసులో పెట్టుకున్న మునీంద్ర, రాజయ్యతోపాటు మరో పది మంది కలిసి కట్టలతో దాడి చేసి ఇద్దరిని గాయపర్చారు. గాయపడిన వారిని వైద్యం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు.

ప్రమాదకరంగా నియంత్రికలు

కదిరి మండలంలోని కాలసముద్రం పంచాయతీలోని దిప్పలచిమగుర్ని, దిప్పలచిమగు ఎస్సీ కాలనీల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికలు చెట్లతీగలు అల్లుకుపోయాయి. గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిలో, ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం సమీపాన ప్రాంతాల్లో నియంత్రికలు ఇలా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ సమస్యను విద్యుత్తు శాఖ లైన్‌మెన్ కృష్ణానాయక్ దృష్టికి తీసుకెళ్లగా చెట్ల తీగలు తొలగిస్తామని, విద్యుత్తు లైన్‌లో నిరంతరాయ సరఫరా చేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

ఆసుపత్రి మార్గం.. అపరిశుభ్రతకు ద్వారం

కదిరి ఆమీన్‌నగర్‌లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఆపరిశుభ్రత నెలకొంది. ఆసుపత్రిలోకి వెళ్లే ప్రధాన మార్గంలో కుప్పలు వెదజల్లిన దంతో రోడ్డుపై మురుగు పారుతోంది. పరిసరాలు దుర్గంధభరితంగా మారాయి. ఆ ఆరోగ్య కేంద్రం పరిసరాల్లోని ప్రజలు ఇళ్లలోని చెత్తను ఆసుపత్రికి వెళ్లే దారిలో వదిలిపెడుతుండటంతో కాలకేలలకు రోగులు, సిబ్బంది ఇబ్బంది పడాల్సి వస్తోంది. సమస్యను కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆసుపత్రి పరిసరాలను వెంటనే పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను వేయకుండా చూస్తామన్నారు. రోగులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కదిరి పట్టణం

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)

ఖనిజాల అభివృద్ధి నిర్వహణ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 2వ అంతస్తు, కపిని ఆర్కేడ్, 13-పి, ఆర్ ఓ రోడ్డు, బాలి నగర్, బలిజపల్లి, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507.
ఫోన్ : 0877-2809828, ఇ-మెయిల్ ఐడి: gpcotpr@canarabank.com

ఆపరేషన కాపలలు

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంజలాలో అనుభవము మరియు మంచిపోర్టు వెంటు ఉన్నటువంటి అనుభవము గల కాంట్రాక్టర్ల నుండి మూసి కవరులో ధరఖాస్తు దరఖాస్తు కవరు మీద తేది 24.12.2024 మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఒపెన్ అయిన రోజున, సరళలు, కూర్చుని ఫైనా ఉన్నటి, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడ్డాయి.

నెం	పాఠంలు	జిల్లా	కాంట్రాక్ట్ పీరియడ్ (మహినాలు)
1	వెజ్ క్యాంటీన్	శ్రీ సత్య సాయి జిల్లా	1500 దినాలు

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.canarabank.com/tenders లో అందుబాటులో ఉన్నవి. ఏదైనా సమాచారం కొరకు పైన పేర్కొన్న బ్రాంచ్ అధికారులను మెయిల్ ద్వారా సంప్రదించగలరు.

తేదీ: 03.12.2024 — సం/- ఆక్సిలరీ మేనేజర్ (ప్రభుత్వ వ్యవహారాలు)
ప్రదేశం: తిరుపతి — ఉమామహేశ్వర్‌రెడ్డి